మున్సిపల్ కమిషనర్‌కు టీడీపీ వినతి

- భూ యాజమాన్య హక్కు చట్టంతో ఆస్తులకు రక్షణ కరువు
- టీడీపీ నాయకుడు చుట్టుకుదురు శ్రీనివాసరావు

తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న టీడీపీ నాయకులు

ఇబ్రహీంపట్నం, మే 7 (ప్రభ న్యూస్): ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ - 2022 (ఏపీ భూ యాజమాన్య హక్కు చట్టం)తో ప్రజల ఆస్తులకు రక్షణ కరవైందని టీడీపీ కొండపల్లి పట్టణ అధ్యక్షుడు చుట్టుకుదురు శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు భూ యాజమాన్య హక్కు చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ టీడీపీ ఆధ్వర్యంలో మంగళవారం పురపాలక కమిషనర్ శంకర్ నాయక్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన భూ యాజమాన్య హక్కు చట్టం 2022లోని పలు ప్రతిపాదనల దుష్పరిణామాలతో రైతాంగం తీవ్ర భయాందోళనలకు గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తరతరాలుగా కొనసాగుతూ వస్తున్న యజమానుల ప్రయోజనాలకు పూర్తిగా నష్టం కలిగించేలా చట్టం ఉందన్నారు. ఈ చట్టంలోని ప్రతిపాదనలను నిశితంగా పరిశీలిస్తే భూములు, భవనాలు, ఇతర ఆస్తులు యజమానుల చేతుల్లో నుంచి వైసీపీ నేతల పరం చేసేందుకు కుట్ర జరిగినట్లు కనిపిస్తోందన్నారు. ఇది పూర్తిగా రైతాంగ వ్యతిరేక చట్టమన్నారు. తక్షణమే ఈ చట్టాన్ని ప్రభుత్వం రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కరిమికొండ శ్రీలక్ష్మి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాకు.. వేసవి సెలవులు లేవ్

తీరుమారని ప్రైవేటు స్కూల్స్ ధోరణి

చిన్నపిల్లలకు స్కూల్ నిర్వహిస్తున్న దృశ్యం

చిట్టినగర్, మే 7 (ప్రభ న్యూస్): పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ఏప్రిల్ 23 తేదీ తో 2023 - 24 విద్యా సంవత్సరం ముగిసిందని మళ్ళీ జూన్ 12 తేదీన పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి అని పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. అయితే దానికి భిన్నంగా కొన్ని ప్రైవేటు స్కూల్ వేసవి సెలవుల్లో సైతం క్లాసులు నిర్వహిస్తున్నాయి. జనరల్ ఎలక్షన్స్ హడావుడిలో అధికారులు అంతా ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉంటారు ఎవరు పట్టించుకుంటారు అన్న ధీమాతో కొన్ని ప్రైవేటు స్కూల్స్ చిన్నపిల్లలకి క్లాస్ నిర్వహిస్తున్నారు. విజయవాడ రామరాజ్య నగర్ చనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్ క్రింద సర్వీస్ రోడ్డు లో ఉన్న అభ్యుదయ పబ్లిక్ స్కూల్ వేసవి సెలవుల్లో మంగళవారం నాడు ఉదయం స్కూల్ టైమింగ్ లో చిన్నపిల్లలకి క్లాస్ నిర్వహించారు. సెలవుల్లో క్లాస్ లు నిర్వహిస్తున్నారా అని అడుగగా లేదు ట్యూషన్ చెబుతున్నాం అని అన్నారు. వేసవి సెలవుల్లో క్లాస్ లు నిర్వహణ నిబంధనలు విరుద్ధం అయినప్పటికీ మారుమూల ప్రాంతాల్లో కొన్ని ప్రైవేటు స్కూల్స్ యధేచ్ఛగా క్లాసులు నిర్వహిస్తున్నాయి. ఈ సంవత్సరం వేసవి కాలంలో ఎండల తీవ్రత చాలా ఎక్కువగా ఉంది. విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి వేసవి సెలవుల్లో క్లాస్ లు నిర్వహిస్తున్న ప్రైవేటు స్కూల్స్ పైన కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

నాయి బ్రాహ్మణులకు మేలు చేసినంది జగన్ ప్రభుత్వమే

- నాయి బ్రాహ్మణుల కార్పొరేషన్ డైరక్టర్ మల్కాపురం కనకారావు

మాట్లాడుతున్న కార్పొరేషన్ డైరక్టర్ మల్కాపురం కనకారావు

విజయవాడసెంట్రల్ ప్రతినిధి , మే 7(ప్రభ న్యూస్) : నాయి బ్రాహ్మణులకు సీఎం జగన్ పెద్దపీట వేశారని నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మల్కా పురం కనకారావు అన్నారు. సంద ర్భంగా విజయవాడ ఆంధ్రప్రభ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో మంగళవారం ఉదయం కనకారావు మీడియాతో మాట్లాడుతూ.. సీఎం జగన్ జీవో నెంబర్ 6 లో హామీలు ఇచ్చారని, పాలక మండలిలో ట్రస్ట్ బోర్డు నుండి టిటిడి బోర్డు నెంబర్లుగా నాయి బ్రాహ్మణులకు దేవాలయాల్లో సముచిత స్థానం ఇచ్చిన ఘనత సీఎం జగన్ కి దక్కిందన్నారు. జీవో నెంబర్ 50 ద్వారా నాయి బ్రాహ్మణులను ఎవ రైనా కుల దూషణ చేస్తే శిక్ష పడే విధంగా జీవోని తీసుకురావడం సంతోషదాయకం అన్నారు. గత ప్రభు త్వాలు నాయి బ్రాహ్మణులను పూర్తిగా విస్మ రించాయన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని నాయి బ్రాహ్మణ అంతా వెల్లంపల్లి శ్రీనివాస్ గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. పశ్చిమ నియోజకవర్గం లో వెల్లంపల్లి శ్రీనివాస్ ఎమ్మెల్యే గా ఉన్న సమ యంలో ట్రస్ట్ బోర్డ్ నెంబర్లుగా 6 ని నియ మించారని గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నాయి బ్రాహ్మలు అంతా వైసిపి ప్రభుత్వం వైపే ఉన్నారని చెప్పారు. ఆర్ గణపతి రావు, మల్లవరపు నరసింహా రావు, దాక్షరపు రాము పాల్గొన్నారు.

కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

kotak Kotak Mahindra Bank

నమోదిత కార్యాలయం: 27, బికెసి సి-27, జి-బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా(ఈస్ట్), ముంబాయి-400051 సిఇ:
కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్. లీగల్ డిపార్ట్‌మెంట్, 6-3-1109/1, 2వ అంతస్తు, నవభారత్ ఛాంబర్స్, రాజ్‌భవన్‌రోడ్డు, సోమాజిగూడ, హైదరాబాద్ - 500082. కార్పొరేట్ ఐడెంటిటీ: L65110MH1985PLC038137, www.kotak.com

స్థిరాస్తుల యొక్క ఇ-వేలం-కం-అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8 (6) కు నిబంధనలతో చదవబడే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం-అమ్మకం ప్రకటన.

యావన్మంది ప్రజలు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత (లు) మరియు గ్యారంటార్లు మరియు / లేదా తనఖాదారుకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా **కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ ("హామీగల రుణదాత")** కు తనఖా ఉంచిన / ఛార్జ్ చేయబడిన స్థిరాస్తి (లు) **20-01-2020**న హామీగల రుణదాత యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనత చేపట్టబడినందున, రుణగ్రహీత అనగా **మెస్సర్స్ కర్లక్ సీడ్స్, దిగువ వారి యొక్క యాజమాన్య సంస్థ, శ్రీ గోగినేని దామోదర రావు, శ్రీమతి గోగినేని ఉషా భర్త శ్రీ గోగినేని దామోదర రావు (గ్యారంటారు) మరియు శ్రీ గోగినేని దామోదర రావు (తనఖాదారు/గ్యారంటారు)** నుండి **"హామీగల రుణదాత"**గా ఉన్న **కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్** కు ఉన్న బాకీని చెల్లించు వరకు / పరిష్కారమయ్యే వరకు కాంపౌండ్ వడ్డీ, అపరాధ వడ్డీ యొక్క పూటింగ్‌పై కాంట్రాక్చువల్ రేట్ల వద్ద తదుపరి వడ్డీ మరియు ఆపై ఇతర ఛార్జీలతోపాటు 31-07-2019 నాటికి రూ.10,54,75,272.71 **(పది కోట్ల యాభై నాలుగు లక్షల డెబ్బై ఐదు వేల రెండు వందల డెబ్బై రెండు రూపాయలు మరియు డెబ్బై ఒక్క పైసలు మాత్రమే)** రాబట్టుట కొరకు 28-05-2024న **"ఉన్నది ఉన్నట్లుగానే పద్ధతి", "ఏది ఉంటే అలాగే పద్ధతి", "అక్కడ ఏది ఉంటే అలాగే పద్ధతి"** మరియు **"ఎలాంటి బాధ్యత లేకుండా పద్ధతి"** న ఇ-వేలం ద్వారా విక్రయించడం జరుగుతుంది. వేలం కొరకు ఉంచిన స్థిరాస్తి యొక్క వివరాలు / వివరణ, రిజర్వు ధర, బయానా సొమ్ము ధరావతు మరియు వేలం షెడ్యూలు దిగువ పేర్కొనబడినవి.

తనఖాదారు పేరు	ఇ-వేలం కొరకు ఉంచిన స్థిరాస్తి వివరణ	బిడ్ ఆన్‌లైన్ సమర్పించుటకు చివరి తేది	ఇ-వేలం తేది & సమయం	రిజర్వు ధర (రూ.)	బయానా సొమ్ము ధరావతు (ఇఎండి) (రూ.)
శ్రీ గోగినేని దామోదరరావు	డాక్యుమెంట్ నెం.803/2014 ప్రకారం కృష్ణాజిల్లా, కంకిపాడు సబ్‌రిజిస్ట్రీ పరిధి గంగూరు గ్రామం 4138. 20చ.గ.ల విస్తీర్ణంలో ఆర్ఎస్ నెం.118/2 పూర్తిగా పీస్ మరియు పార్శల్ ప్రస్తుతం మరియు భవిష్యత్‌లో అందులోని సూపర్ నిర్మాణాలన్నింటితో పాటు. **గూగుల్ కోఆర్డినేట్స్ : Latitude : 16°28'12.3"N(16.470073) Longitude: 80°44'36.6"E(80.743501)**	**27-05-2024** సా.4.00 గం.ల వరకు	**28-05-2024** మ.1.00 నుండి మ.02.00 గం.ల మధ్య	2,47,00,000 -/- (రెండు కోట్ల నలభై ఏడు లక్షల రూపాయలు మాత్రమే)	రూ. 24,70,000 -/- (ఇరవై నాలుగు లక్షల డెబ్బై వేల రూపాయలు మాత్రమే

భావి కొనుగోలుదారుల అభ్యర్థనపై మరియు పూర్తిగా అతని విచక్షణపై దిగువ సంతకందారు, అతని అధీకృత ప్రతినిధి / ఏజెంట్ ద్వారా 23-05-2024న ఉ.10.00 గం.ల నుండి సా.04.00 గ.ం ల మధ్య సదరు ఆస్తి తనిఖీ కొరకు ఏర్పాట్లు చేయగలరు.

ముఖ్యమైన నియమ నిబంధనలు :

1) ప్రతి 5 నిమిషాల వ్యవధి యొక్క అపరిమిత పొడిగింపులతో **28-05-2024**న మ.1.00 గం. నుండి మ.2.00 గం.ల వరకు వెబ్‌సైట్ https://www.bankeauctions.com/ ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్" ద్వారా మాత్రమే ఇ-వేలం నిర్వహించబడును.
2) ఇ-వేలం గురించి వివరాల కొరకు, ఆసక్తిగల బిడ్డర్లు శ్రీ ధరణి కృష్ణ, మొబైల్: +91-9948 182 222; ఇ-మెయిల్ ఐడి: andhra@c1india.com ద్వారా మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌ను సంప్రదించవచ్చును.
3) ఆసక్తిగల బిడ్డర్లు అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు మరియు వేలం వివరాల కొరకు బ్యాంకు యొక్క అధికారిక వెబ్‌సైట్ https://www.kotak.com/en/bank-auctions.html/ దర్శించవచ్చును.
4) వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు, బిడ్డర్లు పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా వెళ్ళవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది మరియు సదరు నియమ నిబంధనలు బిడ్డింగ్‌లో పాల్గొనే బిడ్డర్లకు కట్టుబడి ఉండేలా చేస్తాయి.
5) ఇందుమూలముగా కోరునది ఏమనగా బిడ్ మరియు ఇతర డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేయుటకు ముందు ఆసక్తిగల బిడ్డరు/లు పోర్టల్ https://www.bankeauctions.com నుండి లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ జనరేట్ చేసుకోవలసి ఉంటుంది.
6) బిడ్ ఫారాన్ని నిర్ణీత ఫారంలో దాఖలు చేయవలసి ఉంటుంది మరియు 27-05-2024న సా.4.00 గం.ల లోపు పోర్టల్ https://www.bankeauctions.com పై బిడ్డరు / లు కెవైసి డాక్యుమెంట్లతోపాటు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే సమర్పించవలెను / అప్‌లోడ్ చేయవలెను మరియు బిడ్డరు / లు యొక్క కెవైసి లు మరియు సంతకం చేసిన బిడ్ డాక్యుమెంట్లు మరియు తగు విధంగా నింపిన స్కాన్ చేసిన కాపీలను rameshkumar.h@kotak.com మరియు GK.RaghuRam@kotak.com నకు ఇ-మెయిల్ ద్వారా పంపవలెను. బిడ్డరు "మెస్సర్స్ కర్లక్ సీడ్స్ - ఖాళీ నివాస భూమి -గంగూరు" యొక్క విషయంలో ఆస్తి కొనుగోలు కొరకు" అని ఇ-మెయిల్ సబ్జెక్టును వ్రాయవలెను.
7) భావి బిడ్డరు పైన పేర్కొనబడిన నెంబర్లపై మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుండి ఆన్‌లైన్ బిడ్డింగ్ ప్రక్రియ కొరకు మరియు లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ జనరేట్ చేయుట కొరకు, ఆన్‌లైన్ శిక్షణ పొందవచ్చును.
8) బయానా సొమ్ము ధరావతు (ఇఎండి) ని 26-02-2024న సా.4.00 గం.ల లోపు ఖాతా నెం. 06410125272001, **కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్**, నారిమన్ పాయింట్ శాఖ, ముంబయి, ఐఎఫ్ఎస్‌సి కోడ్: కెకెబికె0000958 జమకు ఆర్‌టిజిఎస్/ఎన్‌ఇఎఫ్‌టి/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా జమచేయవలెను. ఎన్‌ఇఎఫ్‌టి / ఆర్‌టిజిఎస్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్‌ను ఆసక్తిగల బిడ్డరు / లు యొక్క ఖాతా / లు నుండి మాత్రమే చేయవలెను. ఏవేని సాంకేతిక ఆటంకాల వలన పేర్కొనబడిన సమయ వ్యవధిలోపు బిడ్ డాక్యుమెంట్ల సమర్పణ లేదా / మరియు ఇఎండి జమ చేయుటలో ఆలస్యమైతే, అధీకృత అధికారి అతని పూర్తి విచక్షణ మేరకు బిడ్‌లో పాల్గొనుట మరియు అంతర్గత బిడ్డింగ్ ప్రక్రియను పొంచవచ్చును మరియు అతని సంతృప్తి మేరకు, ఎవరేని వ్యక్తికి ఏదేని డిస్‌క్లేజర్ ఇవ్వకుండా షెడ్యూలు కటాఫ్ టైం తరువాత స్వీకరించిన బిడ్ / లు అంగీకరించవచ్చును. ఇఎండి మొత్తం జమచేయకుండా సమర్పించిన ఏదేని బిడ్ ఆటోమేటిక్‌గా తిరస్కరించబడుతుంది. భావి బిడ్డరుచే జమచేయబడిన ఇఎండిపై ఎలాంటి వడ్డీ లభించదు.
9) సమర్పించబడే బిడ్ ధర రిజర్వు ధరకు సమానంగా మరియు / లేదా అధికంగా ఉండవలెను మరియు బిడ్డింగ్ ప్రక్రియ సమయంలో, బిడ్లు సమర్పించిన బిడ్డర్లు ఐఎంఆర్ 1,00,000.00 (ఒక లక్ష రూపాయలు మాత్రమే) గుణిజాలలో తదుపరి వారి ఆఫర్లను పెంచవలెను.
10) ఒకవేళ ఇ-వేలం ప్రొసీడింగ్ ముగింపు సమయం యొక్క చివరి 5 నిమిషాలలో ఏదేని బిడ్ ఉంచితే లేదా స్వీకరించబడితే, ముగింపు సమయం స్వతహాగా మరియు వెంటనే మరో 5 నిమిషాలు పొడిగించబడుతుంది.
11) సఫలీకృత బిడ్డరు ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్ ముగింపు అయిన వెంటనే అత్యధిక బిడ్ మొత్తం యొక్క 25% (అదివరకే చెల్లించిన ఇఎండి సహా) జమ చేయవలసి ఉంటుంది లేదా తదుపరి పైన పేర్కొనబడిన విధానంలో, ఇ-వేలం రోజున వ్యాపార వేళలు ముగిస్తే తదుపరి పనిరోజున జమచేయవలసి ఉంటుంది.
12) అత్యధిక బిడ్ యొక్క మిగతా 75 శాతాన్ని SARFAESI ACT 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్, 2002 నిబంధనలకు లోబడి మరియు అధీకృత అధికారి యొక్క పూర్తి విచక్షణ మేరకు అట్టి పొడిగింపు కాలవ్యవధి లేదా అట్టి సఫలీకృత బిడ్డరుకు తెలుపబడిన అమ్మకం యొక్క అంగీకారం / ధృవీకరణ తేదీ నుండి 15 రోజులలోపు డిపాజిట్ చేయవలసి ఉంటుంది.
13) పూర్తి వేలం ధర మరియు ఇతర అనుషంగిక వ్యయాల రియలైజేషన్‌కు లోబడి అతని పేరున అమ్మకం సర్టిఫికేట్ జారీ చేయబడేంతవరకు ఆస్తిపై అత్యధిక బిడ్డరుకు ఎలాంటి హక్కు మరియు టైటిల్ ఉండదు. అందుకు సంబంధించి హామీగల రుణదాతచే ధృవీకరణ మరియు ఇ-వేలం యొక్క నియమ నిబంధనలకు లోబడి అమ్మకం ఉంటుంది.
14) ఒకవేళ సఫలీకృత బిడ్డరు మొత్తం బిడ్ / వేలం మొత్తం జమ చేయడంలో విఫలమైతే, సఫలీకృత బిడ్డరుచే అదివరకే జమ చేయబడిన మొత్తం జప్తు చేయబడుతుంది మరియు డిఫాల్ట్ అయిన బిడ్డరు జమ చేసిన మొత్తాలపై గాని లేదా ఆస్తిపైగాని ఎలాంటి క్లెయిం కలిగి ఉండదు. వేలం ఆస్తికి సంబంధించి SARFAESI ACT 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్ 2002 నిబంధనలకు లోబడి అతనికి లభించు ఏదేని ఒకటి లేదా అధికంగా హక్కులను ఉపయోగించుటకు అధీకృత అధికారికి స్వేచ్ఛ ఉంటుంది.
15) పైన పేర్కొనబడిన విధంగా పేర్కొనబడిన వ్యవధి లోపు మొత్తం అమ్మకం ప్రతిఫలం స్వీకరించుటపై, అధీకృత అధికారి అమ్మకం సర్టిఫికేట్ జారీ చేస్తారు, దాని తదుపరి అమ్మకం పూర్తి అవుతుంది మరియు కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ వారు ఎలాంటి క్లయింలను కలిగి ఉండరు.
16) బిడ్ సమర్పించిన అదే పేరుతో అమ్మకం సర్టిఫికేట్ జారీ చేయబడుతుంది. బిడ్‌లో పేర్కొనబడిన ఎవరేని వ్యక్తి / లు కాకుండా ఇతరుల పేర్లతో అమ్మకం సర్టిఫికేట్‌లో చేర్పు / ప్రత్యామ్నాయం కొరకు ఎలాంటి అభ్యర్థన పరిశీలించబడదు.
17) సఫలీకృతులు కాని బిడ్డరు / లుకు, ఇఎండి మొత్తాన్ని, ఎలాంటి వడ్డీ లేకుండా 10 (పది) పని రోజులలోపు ఆర్‌టిజిఎస్/ఎన్‌ఇఎఫ్‌టి/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా వారి ఖాతాలలో, కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్, చే వాపసు ఇవ్వడం జరుగుతుంది.
18) ఎలాంటి కారణం చూపకుండా నోటిఫైడ్ ఇ-వేలం అమ్మకం వాయిదా వేయుట / రద్దు చేయుట లేదా బిడ్ అంగీకరించుట లేదా తిరస్కరించుటకు అధీకృత అధికారికి పూర్తి హక్కు కలదు.
19) బిడ్లు సమర్పించిన తరువాత ఇ-వేలం అమ్మకం యొక్క వాయిదా / రద్దు అయిన సందర్భంలో, బిడ్డర్లచే సమర్పించబడిన ఇఎండి ఎలాంటి వడ్డీ లేకుండా వాపసు ఇవ్వడం జరుగుతుంది మరియు బిడ్లు తిరస్కరించిన సందర్భంలో ప్రైవేట్ ట్రీటీ ద్వారా ఆస్తి అమ్మకం కొరకు ఎవరేని బిడ్డర్లు లేదా ఇతర పార్టీలతో అధీకృత అధికారి సంప్రదించవచ్చును.
20) నిర్వహించబడిన ఇ-వేలం అమ్మకంలో సఫలీకృత బిడ్డరుగా బిడ్డరు ప్రకటించబడినట్లయితే మరియు దాని తరువాత, అమ్మకం సర్టిఫికెట్ జారీ దశ వరకు ఏదేని దశలో కోర్టు / ట్రిబ్యునల్ ద్వారా ఒకవేళ వేలం ప్రొసీడింగ్స్ ఆగితే మరియు స్వాధీనత అప్పగించడం సహా అయితే తదుపరి ప్రొసీడింగ్స్ నుండి బ్యాంకు రీస్టైయినింగ్ కాకుండా ఉంటే, ఆస్తి యొక్క అమ్మకం నిమిత్తం ఆ విధంగా జమ చేసిన మొత్తంపై ఏదేని వడ్డీ లేదా అతడు / ఆమె ద్వారా ఆ విధంగా జమచేసిన ఇఎండి / మొత్తం యొక్క రిఫండ్ క్లయిం చేయుటకు బిడ్డరు ఎలాంటి హక్కు కలిగి ఉండడు. బ్యాంకు వారు తమ పూర్తి విచక్షణ మేరకు ఏదేని వడ్డీ మరియు / లేదా డ్యామేజీలు మరియు / లేదా క్లయింలు లేకుండా ఆ విధంగా జమచేసిన సొమ్మును వాపసు ఇచ్చుటకు విచక్షణ కలిగి ఉంటారు మరియు ఇందుకు సంబంధించి ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలు పరిశీలించబడవు.
21) పై షెడ్యూలులో పేర్కొనబడిన హామీగల ఆస్తి యొక్క వివరాలు అధీకృత అధికారి / హామీగల రుణదాత యొక్క ఉత్తమ పరిజ్ఞానం మేరకు తెలుపబడినవి, అయితే ఇట్టి ప్రకటనలో ఏదేని తప్పు, తప్పుడు స్టేట్‌మెంట్ లేదా లేకపోవుట కొరకు అధీకృత అధికారి / హామీగల రుణదాత ఎలాంటి జవాబుదారుగా ఉండడు.
22) బ్యాంకుకు తెలిసినంతవరకు ఏవేని ఇతర రుణభారాలు లేవు. వేలం చేయబడే ఆస్తికి సంబంధించి ప్రభుత్వం లేదా ఎవరేని ఇతరులకు ఏవేని ఇతర బాకీలు లేదా ఏదేని ఛార్జ్, లీస్, తనఖా రుణభారాలకు అధీకృత అధికారి లేదా బ్యాంకు ఎలాంటి బాధ్యత వహించరు. చట్టబద్ధమైన బకాయిలు, ఆస్తి పన్ను యొక్క బకాయిలు, ఖాళీ భూమి పన్ను, విద్యుత్ బాకీలు మొదలగునవి సహా ఆస్తిపై రుణభారాలకు సంబంధించి ఆసక్తిగల బిడ్డరు తమ స్వంత విచారణలు చేపట్టవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.
23) ఏవేని చట్టబద్ధమైన బకాయిలు, ఇతర బకాయిలు సహా రిజిస్ట్రేషన్ ఛార్జీలు, స్టాంప్ డ్యూటీ, పన్ను మొదలగు వాటిని కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది.
24) ప్రస్తుత నోటీసు క్రింద వేలం-కం-అమ్మకం కొరకు ఉంచిన ఆస్తికి సంబంధించి బదలాయింపు ఛార్జీలు, ఫీజులు సహా ఇతర టాట్ గోయింగ్ ఛార్జీలు అనగా మున్సిపల్ పన్నులు, నిర్వహణ / సొసైటీ ఛార్జీలు, ఎలక్ట్రిసిటీ మరియు వాటర్ ఛార్జీలు మరియు ఏవేని ఇతర బాకీలు లేదా మరియు పన్నులను పూర్తిగా సఫలీకృత బిడ్డరు / కొనుగోలుదారు చెల్లించవలసి ఉంటుంది.
25) అన్ని ఇతర అనుషంగిక ఛార్జీలు (సహా అయితే ప్రస్తుత వేలం క్రింద ఆస్తి కాపాడుటకు సెక్యూరిటీ ఛార్జీలు లేదా నిర్వహణ ఛార్జీలకు పరిమితం కాకుండా) ను అమ్మకం సర్టిఫికేట్ జారీ తేదీ నుండి పూర్తిగా అత్యధిక బిడ్డరు మాత్రమే భరించాలి, అమ్మకం సర్టిఫికేట్ రిజిస్ట్రేషన్‌కు ముందు బ్యాంకుకు ఏటిని క్లియర్ చేయవలెను / రియంబర్స్ చేయవలెను. అయితే భవిష్యత్ కొరకు ఏదేని రెసిడెంట్ ఏర్పాటు చేయకుండా, అధీకృత అధికారి పూర్తి విచక్షణ మేరకు, ఏదేని న్యాయం మరియు తగు విధమైన జాప్యాన్ని మినహాయించుటకు అధీకృత అధికారి పరిశీలించెదరు.
26) ఒకవేళ అమ్మకం ప్రతిఫలం రూ.50,00,000.00 (యాభై లక్షల రూపాయలు మాత్రమే) మరియు అంపై ఉంటే, అమ్మకం ప్రొసీడ్స్‌పై ఆదాయపు పన్ను చట్టం, 1961 యొక్క సెక్షన్ 194-1ఎ ప్రకారం టిడిఎస్ @ 1% వర్తిస్తుంది, సఫలీకృత బిడ్డరు / కొనుగోలుదారు **పాన్ నెం. ఎసిఎపిజి7092సి కలిగిన, శ్రీ దామోదర రావు గోగినేని** పేరు / లు లో 1% టిడిఎస్‌ను మినహాయించాలి మరియు డిపాజిట్ చేయాలి. మరియు సంబంధిత ఆస్తి యొక్క అమ్మకం ధర నుండి అతను భరించాలి మరియు ఆదాయపు పన్ను శాఖతో దానిని జమ చేయాలి, అంతేకాకుండా బ్యాంకుకు అమ్మకం ధర యొక్క 99% మాత్రమే జమ చేయవలెను. అట్టి టిడిఎస్ డిపాజిట్ చేసినట్టు రుజువు చేసే చలాన్ మరియు ఫారం 16బి, ఫారం 26క్యూబి స్వీకరించిన పిమ్మట మాత్రమే సఫలీకృత బిడ్డరు / కొనుగోలుదారు పేరున బ్యాంకుచే అమ్మకం సర్టిఫికేట్ జారీ చేయబడుతుంది.
27) పైన పేర్కొనబడిన విధంగా నియమ నిబంధనలపై **"ఉన్నది ఉన్నట్లుగానే పద్ధతి", "ఏది ఉంటే అలాగే పద్ధతి", "అక్కడ ఏది ఉంటే అలాగే పద్ధతి"** మరియు **"ఎలాంటి బాధ్యత లేకుండా పద్ధతి"** న ఖచ్చితంగా అమ్మకం ఉంటుంది, అయితే ఏదేని నియమ నిబంధనలలో మార్పు చేయుటకు లేదా మార్చుటకు అధీకృత అధికారి పూర్తి విచక్షణ కలిగి ఉంటాడు. సంబంధిత ఆస్తికి సంబంధించి ఏదేని అడ్మినిస్ట్రేటివ్ ప్రభుత్వ రికార్డులు మరియు మున్సిపల్ రికార్డులు మరియు రెవిన్యూ రికార్డులు, మరియు ఎస్ఆర్ఓ కార్యాలయంలో వెతుకుట, ఏవేని తనఖా రుణభారాలకు సంబంధించి బిడ్డర్లు వారి స్వంత తమ విచారణలను చేపట్టవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది మరియు సంబంధిత ఆస్తి కొరకు బిడ్ సమర్పించుటకు ముందు ఆస్తి యొక్క స్వభావం మరియు వివరణ, కండిషన్, ఏవేని తనఖా రుణభారాలు, లీస్, ఛార్జ్, చట్టబద్ధమైన బకాయిలు మొదలగు వాటికి సంబంధించి తమంతట తాము సంతృప్తి చెందవలెను.
28) అమ్మకం కొరకు నిర్ధారించిన తేదీన లేదా అంతలోపు ఏ సమయంలోనైనా రుణగ్రహీత/గ్యారంటారు/లు/తనఖాదారు తరపున / వారిచే బ్యాంకుకు అంగీకరించబడే విధంగా అందులోని ఏదేని భాగం లేదా వారిచే అయిన అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలతోపాటు బ్యాంకు బకాయిలను బ్యాంకుకు చెల్లిస్తే ఆస్తి యొక్క వేలం / అమ్మకం రద్దు చేయబడుతుంది. ఎలాంటి కారణం చూపకుండా ఏ సమయంలోనైనా వేలం యొక్క నిబంధనలు మార్చుటకు లేదా వాయిదా వేయుటకు / రద్దు చేయుటకు / పొడిగించుటకు / ఆపుటకు లేదా ఒకవేళ అంగీకారం కానట్లయితే, ఏదేని లేదా అన్ని బిడ్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు అధీకృత అధికారికి హక్కు ఉంటుంది మరియు ఇందుకు సంబంధించి అతని నిర్ణయం తుది నిర్ణయంగా ఉంటుంది.
29) బిడ్డర్లు అమ్మకం యొక్క నియమ నిబంధనలను చదివి మరియు అవగతం చేసుకున్నట్లుగా భావించబడుతుంది మరియు సదరు నియమ నిబంధనలకు కట్టుబడి ఉండవలెను. బిడ్డర్లు తగు ఇంటర్నెట్ కనెక్టివిటీ, పవర్ బ్యాకప్ మొదలగునవి తగు విధంగా ఉన్నట్లు నిర్ధయించుకోవాలి. ఇ-వేలం ప్రొసీడింగ్స్‌పై ప్రభావితం చూపే అర్థంకులు / కారణాలు లేదా సాంకేతిక కారణాలు లేదా విద్యుత్ పొవుట, ఇంటర్నెట్ పొవుట వలన ఏదేని అర్థంకికి బ్యాంకు బాధ్యత వహించదు.

అమ్మకం కొరకు ఉంచిన ఆస్తికి సంబంధించి ఎవరేని వ్యక్తి నుండి ఏవేని క్లయింల కొరకు కోటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్ లేదా దీని ఉద్యోగులు బాధ్యత వహించరు. ప్రస్తుత నోటీసు బ్యాంకు యొక్క అధికారిక వెబ్‌సైట్ అనగా www.kotak.com పై కూడా అప్‌లోడ్ చేయబడినది మరియు ఆసక్తిగల పార్టీలు కూడా వాటిని దర్శించవచ్చు. ఏవేని తదుపరి వివరాలకు దయచేసి అధీకృత అధికారి శ్రీ రమేష్ కుమార్ హెచ్ (మొబైల్ నెం. +91-8886112124) మరియు / లేదా శ్రీ జి.కె.రఘురాం (మొబైల్ నెం. +91-9899276269) వారిని సంప్రదించగలరు.

ప్రదేశం: హైదరాబాద్
తేది : 03-05-2024

కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ కొరకు
సం/- అధీకృత అధికారి